

రంగారెడ్డి జిల్లా కోర్టు వద్ద రిలే నిరాహార దీక్షలు చేస్తున్న న్యాయవాదులు

న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

రంగారెడ్డి జిల్లా కోర్టులు, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): న్యాయవాదుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు రిలే నిరాహార దీక్షలు చేస్తామని తెలంగాణ న్యాయవాదుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కొండల్‌రెడ్డి స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా కోర్టుల బార్ అసోసియేషన్, ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం నుంచి రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టెన్యూర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల స్థానంలో ఎట్టి పరిస్థితులలో క్యాడర్ పీపీలను నియమించవద్దన్నారు. క్రిమినల్ కేసుల్లో పోలీస్ దర్యాప్తు అధికారులకు బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 35(41ఏ సీఆర్‌పీసీ) ప్రకారం కల్పించిన విస్తృత అధికారాలను సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలన్నారు. తమ న్యాయమైన ఈ డిమాండ్లన్నింటిని నెరవేర్చే వరకు ధర్నాలు, దీక్షలు చేస్తూనే ఉంటామన్నారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి కృష్ణ, రాధాకృష్ణ, మీనాక్షి, శైలజ, విజయచంద్రకిరణ్, స్వప్న, అశోక్, అందేకర్, శశికాంత్, సత్యనారాయణరెడ్డి, రమణారావు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

వనస్థలిపురం, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ అన్నారు. వనస్థలిపురం డివిజన్ టీవీ కాలనీకి చెందిన మాదగోని శ్రీనివాస్‌గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో అనారోగ్యానికి గురికావడంతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందారు. అధిక మొత్తంలో ఆస్పత్రి ఖర్చులు కావడంతో కాంగ్రెస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు కట్ల నర్సింహయాదవ్ ఆధ్వర్యంలో మధుయాష్కీగౌడ్ సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. మంజూరైన రూ.60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సోమవారం బాధితుడు శ్రీనివాస్‌గౌడ్‌కు మధుయాష్కీగౌడ్ అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కొత్తపేట డివిజన్ అధ్యక్షుడు కిషోర్‌గౌడ్, మహిళా నాయకురాలు స్వర్ణమాధవి పాల్గొన్నారు.

రైతులు సకాలంలో బకాయిలు చెల్లించండి

హయత్‌నగర్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి తిరిగి కొత్త రుణాలు పొందాలని హయత్‌నగర్ సహకార సంఘం చైర్మన్ చామ కృష్ణారెడ్డి రైతులను కోరారు. సోమవారం సహకార సంఘం కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. సహకార సంఘం అభివృద్ధికి రైతులు, అధికారులు సహకరించాలని కోరారు. రుణమాఫీ అయిన రైతులు తిరిగి కొత్త రుణాలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా బండరావిరాల, గువ్వలేడి, చిన్నరావిరాలకు చెందిన రైతులకు పంట రుణాలకు సంబంధించిన చెక్కులను చైర్మన్ అందించారు. 2023- 2024 సంవత్సరానికి చెందిన జమా ఖర్చులను, ఆడిట్ వివరాలను సంఘం సీఈవో మల్లికార్జున్ సభలో చదివి వినిపించారు. సహకార సంఘం భవన నిర్మాణం కోసం బండరావిరాలలో స్థలం ఇస్తామని గ్రామానికి చెందిన రైతు, మాజీ సర్పంచ్ కవాడి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో సహకార సంఘం ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, పాలకవర్గం సభ్యులు రాజశేఖర్, అంజయ్య, నర్సింహారెడ్డి, యాదమ్మ, కిన్నెర నర్సింహ, మాజీ సర్పంచులు నర్సింహారెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

మెరుగైన పారిశుధ్యంపై దృష్టి పెట్టండి

కొత్తపేట, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): కొత్తపేట కాలనీల్లో మెరుగైన పారిశుధ్యంపై దృష్టి పెట్టాలని కార్పొరేటర్ పవన్‌కుమార్ అన్నారు. సోమవారం ఆయన కొత్తపేటలో పారిశుధ్య కార్మికులకు చెత్తసేకరించే ఆరు రిక్షాలు, వ్యర్థాల బ్యాగులు తరలించే ఆరు ట్రాలీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల ప్రజలూ వ్యర్థాలను ఖాళీ జాగాల్లో పారబోయవద్దని, చెత్త సేకరణ రిక్షాల్లోనే వేయాలన్నారు. పరిసరాల పరిశుభ్రతకూ ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ పారిశుధ్య విభాగం డీఈ చందన, సిబ్బంది, నాయకులు నీరంకి రవి, తోట మహేష్‌యాదవ్, విజయ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యం: కార్పొరేటర్

చంపాపేట, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): కాలనీలలో పరిసరాల పరిశుభ్రత ప్రజలకు ఎంతో ముఖ్యం అని కార్పొరేటర్ సుజాతానాయక్ అన్నారు. హస్తినాపురం డివిజన్‌లోని నార్త్ ఎక్స్‌టెన్షన్ కాలనీలో సోమవారం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛత సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలలో ఇంటింటికీ వచ్చే ఆటోలలో తడి, పొడి చెత్తను వేరుచేసి వేయాలని సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ శానిటేషన్ డీఈ నాగేష్‌నాయక్, కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, జవాన్ శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ఎల్బీనగర్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్, నాన్ ఎంప్లాయిమెంట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు ఆలేటి ఎల్లయ్య ఆధ్వర్యంలో జిల్లా లేబర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చంద్రమోహన్, కోశాధికారి కె.కవిత మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్, నాన్ ఎంప్లాయిమెంట్ కార్మికుల ఉద్యోగాలను పర్మినెంట్ చేయడంతో పాటు కనీస వేతనంగా రూ.26వేలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ అడ్డా అధ్యక్షుడు లాట్ల లక్ష్మణ్ శ్రీనివాస్, లింగమ్మ, పద్మ, సాలమ్మ, రాములమ్మ, భాగ్యమ్మ, రాధమ్మ పాల్గొన్నారు.

నాణ్యత లోపించకుండా పనులు చేపట్టాలి

మన్సూరాబాద్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): బాక్స్‌డ్రైన్ నాలా పనులను నిర్దిష్టమైన ప్రణాళికతో నాణ్యత లోపించకుండా చేపట్టాలని మన్సూరాబాద్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని సహారా ఎస్టేట్స్ వెనకాల, ఆటోనగర్ రోడ్డు నుంచి రూ.6కోట్లతో చేపట్టిన బాక్స్‌డ్రైన్ నాలా పనులను సోమవారం హిమపురికాలనీ ఫేజ్-2 వద్ద పరిశీలించారు. ఏఈ స్వప్న, డబ్ల్యూఐ సీతారాం, సయ్యద్‌జానీ, గఫర్, అక్తర్ పాల్గొన్నారు.



బ్యాగ్, రెయిన్‌కోట్, షూస్, మాస్క్, టోపీ తదితర వస్తువులతో కూడిన కిట్‌ను ట్రాఫిక్ సిబ్బందికి అందించిన రాచకొండ సీపీ సుధీర్‌బాబు. - హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి

ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డికి ఎస్కార్ట్ కేటాయింపు

- ఈనెల 4న శాసనమండలి విప్‌గా బాధ్యతలు!



మహేందర్‌రెడ్డి

తాండూరు : పార్లమెంటు ఎన్నికలకు ముందుగానే ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డికి శాసనమండలి చీఫ్ విప్‌గా బాధ్యతలు కేటాయిస్తు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. అప్పటి నుంచి మహేందర్‌రెడ్డి విప్‌గా బాధ్యతలు చేపట్టలేదు. అయితే బుధవారం పిత్రపక్షం అమావాస్య ముగియనుండడంతో ఈనెల 4న విప్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి, శాసన మండలి స్పీకర్‌కు సమాచారం ఇవ్వడంతో మహేందర్ రెడ్డికి పైలెట్, ఎస్కార్ట్ వాహనాలను కేటాయించారు. వీటితో పాటు 8మంది ఎస్కార్ట్ సిబ్బందిని కూడా కేటాయించారు. కేటాయించిన వాహనాలు పాతవిగా ఉండడంతో వాటి స్థానంలో కొత్త వాటిని కేటాయించాలని ఎమ్మెల్సీ కార్యాలయం నుంచి ప్రభుత్వానికి లేఖను కూడా పంపారు. బాధ్యతలు చేపట్టిన తర్వాత మహేందర్‌రెడ్డిని ప్రోటోకాల్ పరిధిలోకి తీసుకు వచ్చి రంగారెడ్డి లేదా వికారాబాద్ జిల్లా బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. ఇటీవల తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం రోజు మహేందర్‌రెడ్డికి మేడ్చల్ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించి అక్కడ జాతీయ జెండాను ఎగురవేసే అవకాశం కల్పించింది.

నాదర్‌గుల్ రహదారి విస్తరణ పనులు పూర్తిచేయాలి

- అధికారులకు మేయర్ పారిజాతారెడ్డి సూచన

సరూర్‌నగర్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని బడంగ్‌పేట్-నాదర్‌గుల్ రహదారి విస్తరణలో చేపట్టిన గాంధీనగర్ నుంచి నాదర్‌గుల్ బస్టాండ్ వరకు రోడ్డు అభివృద్ధి పనులు తొందరగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్టు మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి తెలిపారు. సదరు పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి వాహనదారుల ఇక్కట్లు దూరం చేయాలని ఆమె అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. విస్తరణలో భాగంగా గతంలో బడంగ్‌పేట్‌లోని ఉద్యోగ్‌నగర్ కమాన్ నుంచి గాంధీనగర్ వరకు పనులు పూర్తిచేసి సెంట్రల్ లైటింగ్ సైతం ఏర్పాటు చేయించామని, తాజాగా చేపట్టిన విస్తరణ పనులు పూర్తి కాగానే ఇక్కడ కూడా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయిస్తామని ఆమె చెప్పారు. సోమవారం ఆమె నాదర్‌గుల్ బస్టాండ్‌లో జరుగుతున్న విస్తరణ పనులను కార్పొరేటర్లు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పారిజాత మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో చేపడుతున్న ఈ పనుల్లో ఎక్కడా కూడా నాణ్యతలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. విస్తరణలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా గల పలు చిన్న చిన్న దుకాణాలు, ఆక్రమణలు తొలగించాల్సి వస్తుందని, దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ జి.రఘు, డీఈఈ యాదయ్య, కౌన్సిల్ బీజేపీ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్‌రెడ్డి, కార్పొరేటర్లు నిమ్మల సునీతాశ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేన, నాయకులు బంగారు బాబు, పెత్తుల్ల పుల్లారెడ్డి, వల్లపు సుభాన్‌యాదవ్, బంగారు అశోక్, జంగారెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కుర్మల్‌గూడలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కుర్మల్‌గూడ 10వ డివిజన్‌లోని ఇందిరానగర్‌లో కొత్తగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ బి.రోహిణీరమేశ్‌ముదిరాజ్‌తో కలిసి మేయర్ పారిజాతారెడ్డి ప్రారంభించారు. మునిసిపల్ ఏఈఈ వినీల్‌గౌడ్, జంపయ్య, హరి పాల్గొన్నారు.

రెడ్డి చెరువులో బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన

నాదర్‌గుల్ వంశీధర్ స్కూల్ ఎదురుగా గల రెడ్డిచెరువులో, కుర్మల్‌గూడలోని అంతయ్యకుంట చెరువులో బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్లను మేయర్ పారిజాతారెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. రెడ్డి చెరువులో కట్ట మీద నుంచి దిగువన చెరువులోని నీటి మడుగు వరకు బతుకమ్మలను తీసుకు వెళ్లేందుకు వీలుగా మెట్లు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆమె అధికారులకు సూచించారు. కట్టమీద, మెట్ల వెంట విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు.



నాదర్‌గుల్ మెయిన్ రోడ్డు విస్తరణ పనులపై స్థానికులతో చర్చిస్తున్న మేయర్ పారిజాతారెడ్డి

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

- టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి



జర్నలిస్టుల ఇళ్ల స్థలాల దరఖాస్తు ఫారాలను ఆవిష్కరిస్తున్న టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి

ఎల్బీనగర్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల దరఖాస్తు ఫారాలను కొత్తపేటలోని బీజేఆర్ భవన్‌లో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దకాలంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం యూనియన్ అనేక పోరాటాలు చేసిందన్నారు. ప్రస్తుతం ఇళ్ల స్థలాల కోసం కృషి చేస్తుందన్నారు. విలేకరుల వివరాల సేకరణ అనంతరం నియోజకవర్గాల వారీగా జాబితాలు రూపొందించి మీడియా అకాడమి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డికి అందజేస్తామన్నారు. యూనియన్లకు అతీతంగా అర్హులైన జర్నలిస్టుల వివరాలను సేకరించాలని ఆయన సూచించారు. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్లు అసలు ఎవరు కొసరు ఎవరు అనేది తేల్చాల్సిన బాధ్యత మనపైనే ఉందన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే అసలైన, అర్హులైన జర్నలిస్టులను గుర్తించాలని ఆయన కోరారు. ఇంటి స్థలాలతో పాటు ఆరోగ్యబీమా తదితర అంశాలపై పెద్దఎత్తున కసరత్తు జరుగుతుందన్నారు. త్వరలో పాత్రికేయుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి సీఎం దృష్టికి మన సమస్యలు తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు. టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు కటకం సుభాష్, కోశాధికారి శశిపాల్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, రజనీకాంత్‌రెడ్డి, దశరథ, శేఖర్, శ్యాంప్రసాద్, జంగయ్య, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, వెంకటస్వామిగౌడ్, మధు, రమేష్, శ్రీనివాసరావు, రాజు, అశోక్‌గౌడ్, రాజేంద్రనగర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, సూర్యనారాయణ, ప్రేమ్, చందు, మహేష్ పాల్గొన్నారు.

లాభాల బాటలో బాటసింగారం రైతుసేవా సహకార సంఘం

- సర్వసభ్య సమావేశంలో చైర్మన్ భరత్‌కుమార్



మాట్లాడుతున్న భరత్‌కుమార్

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 30(ఆంధ్రజ్యోతి): లాభాల బాటలో బాటసింగారం రైతుసేవా సహకార సంఘం దూసుకుపోతుందని సంఘం చైర్మన్ చేగూరి భరత్‌కుమార్ తెలిపారు. అబ్దుల్లాపూర్‌మెట్‌లోని సంఘం ఆవరణలో సోమవారం 55వ సర్వసభ్య సమావేశం చైర్మన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలు సమస్యలను రైతులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం భరత్‌కుమార్ మాట్లాడుతూ సంఘానికి మరిన్ని లాభాలు వచ్చేలా కృషి చేస్తామన్నారు. రైతులకు సకాలంలో రుణాలు అందిస్తూ వారికి ఆసరాగా నిలుస్తున్నామని వెల్లడించారు. ఎకరానికి రూ.32వేలు ఉన్న పంట రుణాన్ని రూ.42 వేలకు పెంచినట్లు పేర్కొన్నారు. సంఘంలో 98శాతం మంది రైతులు లక్షలోపు రుణాలు తీసుకున్న వారే ఉన్నారని అందరికి రుణమాఫీ రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రుణమాఫీ డబ్బులను ప్రభుత్వం రైతుల ఖాతాలో జమచేయాలని కోరారు. 4,630 మంది సభ్యుల వాటధనం సొమ్ము రూ. 4.91 లక్షలను సంఘం ఖాతాలో జమ చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా సంఘంలోని మొత్తం 6,746 సభ్యుల్లో పంట రుణాలు, భూమి ఉన్న 3,539 మంది రైతులు ఏ-క్లాస్ హోల్డర్లుగా కొనసాగుతారని పేర్కొన్నారు. మిగత వారు బీ-క్లాస్ హోల్డర్లుగా ఉంటారన్నారు. సకాలంలో రుణాలు చెల్లించిన రైతులకు సన్మానం చేశారు. సంఘం వైస్ చైర్‌పర్సన్ నార్లకొండ మల్లమ్మయాదవ్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ రవికుమార్, గుండె బాలనర్సమ్మ, మొగుళ్ల యాదిరెడ్డి, బిజిలి బాలనర్సింహ, గంట శ్రీనివాస్‌రెడ్డి, ఇటికెల మహేందర్‌రెడ్డి, చింతల లక్ష్మమ్మ, మేనేజర్ ఐలేష్‌యాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.

కమ్మరి, వడ్రంగిలకు ప్రభుత్వం సహకారం అందించాలి

- విశ్వకర్మ మనుమయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణమాచారి



మాట్లాడుతున్న సుంకోజు కృష్ణమాచారి

చంపాపేట, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని ఆయా గ్రామాలలో కమ్మరి, వడ్రంగి కులస్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని విశ్వకర్మ మనుమయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుంకోజు కృష్ణమాచారి అన్నారు. చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లో సోమవారం ఆయన మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చినవారు గ్రామాలు, పట్టణాలలో కమ్మరి, వడ్రంగి పనులు చేసే పనులను వారు చేస్తుండడంతో స్థానికులకు పనులు దొరకక పస్తులుంటున్నారని అన్నారు. ఈ కులస్థులలో చాలా మంది రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితులు ఉన్నాయని అన్నారు. గతంలో గ్రామాలలో కట్టెలను చేతులతో, ఇనుప వస్తువులతో కొలిమిలో వ్యవసాయ పనిముట్లు తయారు చేసేవారన్నారు. ప్రస్తుతం ఆ పనిముట్లను బడా వ్యాపారులు మిషన్లతో తయారు చేస్తుండడంతో వారు ఉపాధి కోల్పోతున్నారని అన్నారు. గ్రామాలలో కట్టెకోత మిషన్లకు అనుమతులు లేకపోవడంతో వడ్రంగి వారు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. 50 సంవత్సరాలు దాటిన కమ్మరి, వడ్రంగి కులస్థులకు నెలకు రూ.5వేల చొప్పున పెన్షన్ అందించాలని ఆయన సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. త్వరలో విశ్వకర్మ మనుమయ సంఘం రాష్ట్ర కమిటీ సమావేశమై వలస కార్మికులపై చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్లు ఆయన తెలిపారు.

హిందూ దేవాలయాలపై ప్రభుత్వాల పెత్తనం వైదొలగాలి

- వీహెచ్‌పీ జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్



కొత్తపేట చౌరస్తాలో చేపట్టిన నిరసన ప్రదర్శనలో మాట్లాడుతున్న వీహెచ్‌పీ జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్, బీజేపీ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, సురేందర్‌రెడ్డిలు

ఎల్బీనగర్, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): హిందూ దేవాలయాలపై ప్రభుత్వాల పెత్తనం వైదొలగడంతో పాటు ఆలయాల నిర్వాహణలో పీఠాధిపతులు, స్వామీజీలు, రాజకీయేతరులను భాగస్వాములను చేయాలని వీహెచ్‌పీ జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ రావినూతల శశిధర్ డిమాండ్ చేశారు. వీహెచ్‌పీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కొత్తపేట చౌరస్తాలో వీహెచ్‌పీ వివేకానంద జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిరసన ప్రదర్శనతో పాటు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తిరుమల లడ్డూ విషయంలో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. దేవాలయాల నిర్వాహణ ధార్మిక పరిషత్, సనాతన బోర్డులు ఏర్పాటు చేసి హిందూ సమాజానికి అప్పగించాలన్నారు. అన్యాక్రాంతమైన దేవాలయాల భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. ఆలయాల ధర్మకర్తల మండలిలో రాజకీయ నేతలను నియమించొద్దన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు చేసి హిందూ దేవాలయాలను హిందువులకు అప్పగించే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ భాగ్యలక్ష్మి విభాగ్ ప్రముఖ్ కళ్లెం రాజేందర్‌రెడ్డి, వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, ఉపాధ్యక్షుడు ఆరుట్ల సురేష్, భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి సుధాకర్, సంజయ్‌శర్మ, బీజేపీ సరూర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు సిద్దూ ముదిరాజ్ పాల్గొన్నారు.




కొత్తపేట చౌరస్తాలో మానవహారం చేపట్టిన వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్, బీజేపీ, ఏబీవీపీ నేతలు

ప్రమాదవశాత్తు కారుతో గోడకు ఢీకొని వ్యక్తి మృతి

హయత్‌నగర్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు కారు గోడకు ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దఅంబర్‌పేటకు చెందిన పండుగల కుమార్(37) ఆదివారం రాత్రి తన స్నేహితులతో కలిసి కుంట్లూరు శివపార్వతుల విగ్రహం వద్ద ఓ రియల్ ఎస్టేట్ ఆఫీస్‌లో సమావేశం అయ్యారు. అర్థరాత్రి 11-12 మధ్య.. కుమార్ తన స్నేహితుడు వెంకటేష్‌తో కలిసి కారులో పెద్దఅంబర్‌పేట వైపు వస్తుండగా కుంట్లూరు భూదాన్ కాలనీ వద్ద ప్రమాదవశాత్తు కారుతో ఒక గోడకు ఢీకొట్టారు. దీంతో తీవ్ర గాయాలకు గురైన కుమార్ అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వెంకటేష్‌కు గాయాలు కాగా ఆస్పత్రికి తరలించారు. సోమవారం సాయంత్రం కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు హయత్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి అదృశ్యం



వెంకటయ్య

కొత్తపేట, సెప్టెంబర్ 30(ఆంధ్రజ్యోతి): గుడికి వెళ్తున్నానని చెప్పి వెళ్లిన వ్యక్తి తిరిగి ఇంటికి రాకుండా అదృశ్యమైన సంఘటన ఎల్బీనగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్‌హెచ్‌ఓ వినోద్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. హస్తినాపురం సెంట్రల్‌లో ఉండే ఉడుతల సత్యనారాయణ కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సత్యనారాయణ సోదరుడు ఉడుతల వెంకటయ్య(52) అతడి ఇంట్లోనే ఉన్నాడు. వెంకటయ్య కొంత కాలంగా ఫిట్స్ వ్యాధితో సతమతమవుతున్నాడు. సెప్టెంబర్ 25వ తేదీన ఉదయం 6.30 గంటలకు గుడికి వెళ్లి వస్తానని చెప్పి వెంకటయ్య బయటకు వెళ్లాడు. ఇంటికి రాకపోవడంతో సత్యనారాయణ అతడి ఆచూకీ కోసం అంత టా వెతికి, తెలిసిన వారిని, బంధువుల నూ సంప్రదించాడు. అయినా అతడి ఆచూకీ తెలియకపోవడంతో సత్యనారాయణ సోమవారం ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చైతన్యపురిలో చైన్ స్నాచింగ్

- వృద్ధురాలి మెడలోంచి గొలుసు లాక్కెళ్లిన దొంగ

దిల్‌సుఖ్‌నగర్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

అలకాపురి రోడ్ నెంబర్ 8లో ఉండే సుజాత(65) అనే వృద్ధురాలు రాత్రి 7గంటల సమయంలో కిరాణాషాపుకు వెళ్లి వస్తుండగా.. బైక్‌పై వచ్చిన దుండగుడు ఆమె మెడలోని 3తులాల నాన్‌తాడు బంగారు గొలుసును తెంపుకొని పరారయ్యాడు. సమాచారం అందుకున్న చైతన్యపురి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు ఆరా తీశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సీసీటీవీ కెమెరాల ద్వారా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రుణభారం మోయలేక.. చావే శరణ్యమని భావించి..

- పురుగుల మందు తాగిన తల్లిదండ్రులు, ముగ్గురు కుమారులు



ఉస్మానియాలో నేలపైనే ముగ్గురు అన్నదమ్ములకు చికిత్స

దిల్‌సుఖ్‌నగర్ : ఆర్థిక ఇబ్బందులతో ఓ కుటుంబం ఆత్మహత్యకు యత్నించింది. భార్యాభర్తలు, ముగ్గురు కుమారులు పురుగుల మందు తాగిన సంఘటన సోమవారం రాత్రి సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూలుకు చెందిన వెంకటేశ్వర ప్రసాద్(60), లత(55) దంపతులకు సందీప్(30), సాయి స్వరూప్(28), వంశీకృష్ణ (26) సంతానం. వెంకటేశ్వరప్రసాద్ తొమ్మిదేళ్ల క్రితం కుటుంబంతో కలిసి బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని కోదండరాంనగర్ కాలనీలో నివసిస్తూ గౌతంనగర్‌కాలనీలో కిరాణా దుకాణం నిర్వహిస్తూ జీవిస్తున్నారు. వెంకటేశ్వరప్రసాద్, రెండో కుమారుడు సాయిస్వరూప్ దుకాణం నడుపుతుండగా, మొదటి కుమారుడు సందీప్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. మూడో కుమారుడు వంశీకృష్ణ ఇంజనీరింగ్ పూర్తి చేసి ఉద్యోగాన్వేషణలో ఉన్నాడు.

దుకాణం కోసం రూ. 12 లక్షల అప్పు

రూ.12లక్షలు అప్పు చేసి కిరాణాదుకాణాన్ని అభివృద్ధి చేశారు. గత ఏడాది దుకాణం ఉన్న వీధిలో రహదారి మరమ్మతు పనులు చేపట్టారు. పనులు పూర్తికాకపోవడంతో గిరాకీ తగ్గింది. రాబడి తగ్గడం, అప్పులకు వడ్డీ చెల్లిస్తుండడంతో పూట గడవడం కష్టమైంది. ఏడాది నుంచి కిరాణా దుకాణం సరిగా నడవకపోవడంతో అప్పుల్లో కూరుకుపోయారు. వడ్డీలు కూడా చెల్లించలేని పరిస్థితి నెలకొంది. అప్పు ఇచ్చిన వారు డబ్బు తిరిగి ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో కొన్ని నెలలుగా తీవ్ర మానసికక్షోభకు గురవుతున్నారు. వీటి నుంచి బయట పడాలంటే తమకు చావే శరణ్యమని భావించారు. ఈక్రమంలో సాయిస్వరూప్ గౌలిగూడ వెళ్లి పురుగుల మందు కొనుగోలు చేసి తీసుకొచ్చాడు. సోమవారం రాత్రి కుటుంబ సభ్యులు ఐదుగురు పురుగుల మందును నీటిలో కలుపుకుని తాగారు.

పురుగుల మందు తాగామంటూ కిరాయిదారుడికి ఫోన్

తాము పురుగుల మందు తాగామని వెంకటేశ్వరప్రసాద్ తమ ఇంట్లో కింది పోర్షన్‌లో కిరాయికి ఉంటున్న వారికి ఫోన్ చేసి చెప్పాడు. వారు వెంటనే 100, 108కి ఫోన్ చేసి సమాచారం ఇచ్చి పైకి వెళ్లి తలుపు కొట్టారు. స్పృహలో ఉన్న రెండవ కుమారుడు తలుపులు తీశాడు. పోలీసులతో సంఘటన స్థలానికి చేరుకున్న సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి, ఎస్ఐ మారయ్య ఐదుగురినీ 108 అంబులెన్స్‌లో ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ముగ్గురు కుమారుల ఆరోగ్యం నిలకడగా ఉందని, భార్యాభర్తలు అపస్మారక స్థితిలో ఉన్నట్లు వైద్యులు వెల్లడించారని ఎస్ఐ తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: డీసీ

మన్సూరాబాద్: ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జీహెచ్ఎంసీ హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య పేర్కొన్నారు. 'స్వచ్ఛసేవ' కార్యక్రమంలో భాగంగా నాగోల్ బండ్లగూడలోని జియోలాజికల్ సర్వేఆఫ్ ఇండియా, జీహెచ్ఎంసీ హయత్‌నగర్ సర్కిల్ సంయుక్తాధ్వర్యంలో సామూహిక శుభ్రత డ్రైవ్‌ను సోమవారం హరినవనస్థలీ నేషనల్ పార్క్ సమీపంలో నిర్వహించారు. డీఈ నీలిమ, జీఎస్ఐ సంస్థ డీడీజీలు ఎస్ఎస్ పాత్ర, అన్షుమన్ ఆచార్య, స్టోర్స్ అధికారి మహేష్ పాల్గొన్నారు.

కేఎల్ఆర్, దేపలను కలిసిన మార్కెట్ కమిటీ సభ్యులు

ఎల్బీనగర్ : గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు సోమవారం మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, పీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. మార్కెట్ కమిటీలో చోటు కల్పించడంలో సహకరించినందుకు గజమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, డైరెక్టర్లు బండి మధుసూదన్‌రావు, బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, జిన్నాం వెంకటేష్‌గుప్తా, మచ్చేందర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పని ప్రదేశంలో ప్రమాదానికి సంస్థదే బాధ్యత

- రూ.లక్ష పరిహారం చెల్లించాలన్న ఫోరం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 30 (ఆంధ్రజ్యోతి): పని ప్రదేశంలో జరిగిన ప్రమాదానికి సంస్థ ప్రతినిధులదే బాధ్యత అని వినియోగదారుల ఫోరం స్పష్టం చేసింది. సరూర్‌నగర్‌కు చెందిన తిరుపతిరెడ్డి రూ.18 లక్షలు రుణం తీసుకొని ఆటోమోటివ్ మానుఫ్యాక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో అశోక్ లేలాండ్ బస్సు చాసిస్‌ను కొనుగోలు చేశాడు. బాడీ నిర్మాణం కోసం అదే సంస్థకు చెందిన కొంపల్లిలోని వర్క్‌షాప్‌నకు తరలించాడు. బస్సును టీఎస్ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే అగ్రిమెంట్ చేసుకొని, డ్రైవర్‌గా ఉప్పల్‌కు చెందిన పద్మయ్య(25)ను నియమించుకున్నాడు. బస్ బిల్డింగ్ చేస్తున్న సమయంలో వర్క్‌షాప్‌లో జాకీని తొలగించడంతో బస్సు కుదుపుకు లోనై చెలరేగిన మంటల్లో డ్రైవర్ పద్మయ్యకు తీవ్రగాయాలయ్యాయి. అయితే తమకెలాంటి సంబంధం లేదని వర్క్‌షాప్ నిర్వాహకులు చెప్పడంతో పద్మయ్య వినియోగదారుల ఫోరంను ఆశ్రయించారు. విచారణ జరిపిన ఫోరం బాధితుడికి ఆస్పత్రి ఖర్చు రూ.1.06 లక్షలు, కోల్పోయిన ఆదాయం రూ.1.80 లక్షలతోపాటు మానసిక వేదనకు గురిచేసినందుకు మరో రూ.లక్ష పరిహారం, ఖర్చుల నిమిత్తం మరో రూ.10 వేలు చెల్లించాలని తీర్పునిచ్చింది.

'క్రిడా'లో స్వచ్ఛత సేవ

హయత్‌నగర్, సెప్టెంబరు 30(ఆంధ్రజ్యోతి): హయత్‌నగర్‌లోని కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థలోని రంగారెడ్డి జిల్లా కృషి విజ్ఞాన కేంద్రంలో 15 రోజులుగా స్వచ్ఛత సేవ 2024 కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. స్వచ్ఛ భారత్ మిషన్ 10వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని థీమ్ స్వభావ స్వచ్ఛత, సంస్కార స్వచ్ఛత, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని కేవీకే అధికారి డా. చంద్రకాంత్ అన్నారు. సోమవారం హయత్‌నగర్‌లోని కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నోడల్ అధికారులు రామకృష్ణ, గీతం వీర్ చౌహాన్, వ్యవసాయ శాస్త్రవేత్తలు విజయకుమార్, శ్రీకృష్ణ, సుధీర్, దిలీప్, సుధీర్, సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులు పోగొట్టుకున్న 90 సెల్‌ఫోన్లు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్లతో ఏసీపీ కృష్ణయ్య, ఎస్‌హెచ్‌ఓ వినోద్‌కుమార్, డీఎస్ఐ నరేందర్

కొత్తపేట : బాధితులు పోగొట్టుకున్న 90 సెల్‌ఫోన్లు ఎల్బీనగర్ డిటెక్టివ్ పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. సోమవారం ఏసీపీ కృష్ణయ్య, ఎస్‌హెచ్‌ఓ వినోద్‌కుమార్ ఆ సెల్‌ఫోన్లను 90 మంది యజమానులకు అప్పగించారు. కార్యక్రమంలో డిటెక్టివ్ ఎస్ఐ నరేందర్, సిబ్బంది పాల్గొన్నారు.